# అటవీ గ్రామాలు అప్రమత్తంగా ఉండాలి



- జలగలంచ, ఊరట్టం, దొడ్ల బంధాల వాగులపై అలర్ట్
- అకాల వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్త
- రాబోయే 48 గంటల్లో భారీ వర్షాలని, వాతావరణ శాఖ హెచ్చరిక
- ఆయా శాఖల అధికారులు వాగుల పరిస్థితిని సమీక్షించాలి
- ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

2లో...


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 6, డిసెంబర్ 2023 8 పేజీలు


- రేవంతే సీఎం
- తేల్చిన కాంగ్రెస్ అదిష్టానం
- 7న ప్రమాణ స్వీకారం

వివరాలు 2 లో..

# ఉత్కంఠకు... తెర







*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

గత రెండు రోజు లుగా తెలంగాణ సీఎం ఎవరా అనే ఉత్కంఠ తకు తెర దించుతూ కాంగ్రెస్ అదిష్టానం ఎట్టకేలకు రేవంత్‌నే సీఎం అభ్యర్థిగా మంగళ వారం ప్రకటించింది. ఈ నెల 7న సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారని కేసి వేణు గోపాల్ ప్రకటించడంతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణులు రేవంత్ అభి మానులు ఊపిరి పీల్చు కున్నారు. రేవంత్‌నే సీఎంగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అదిష్టానం తేల్చడంతో ఓరుగల్లు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సంబ రాలు జరుపు కున్నారు. రాజకీయ చాణిక్యుడిగా పేరున్న గులాబి అధినేత కేసిఆర్ వ్యూహా లకు ప్రతి వ్యూహాలు రచిస్తూ తెలంగాణ కాంగ్రెస్ శ్రేణుల పక్షాన ప్రజల పక్షాన పీసీసీ అధ్యక్షునిగా

- మంత్రి పదవి రేసులు ఓరుగల్లు ఫైర్ బ్రాండ్స్
- సీతక్క.. సురేఖలకు ఇరువురికి దక్కేనా ఛాన్స్

శ్రీమతి సోనియాగాంధీ రాహుల్ నేతృత్వంలో తెగించి కొట్లాడి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌లో నయాజోష్‌ను నింపుతూ రేవంత్‌రెడ్డి ఒంటి చేతితో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలువడానికే రేవంత్‌రెడ్డి సీఎం కావాలని క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు, ఎన్నికైన ఎమ్మెల్యేలు సైతం రేవంత్‌రెడ్డి వైపే మొగ్గు చూపడం తెలిసిందే. కాగా తాము సీనియర్లమంటూ తమ పేర్లను కూడా అదిష్టానం పరిశీలించాలని సీనియర్ నేతలైనా ఎమ్మెల్యేలు బట్టివిక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహా, శ్రీధర్‌బాబు, కోమట్టిరెడ్డిలు వెంకటరెడ్డిలు సైతం కాంగ్రెస్ పెద్దలను కోరడంతో హుటాహుటిన సమన్వయ



# పన్నుల సేకరణలో... వేగం పెంచండి

8 లో..

- జిడబ్ల్యూఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

పన్నుల సేకరణలో వేగం పెంచి గడువులోగా నిర్ధేశిత లక్ష్యాన్ని సాధించాలని జిడబ్ల్యూఎంసి కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. మంగళవారం జిడబ్ల్యూఎంసీ ప్రదాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో సర్కిళ్ల వారిగా పన్నుల సేకరణ, దస్త్రాల పరిష్కరణ, మ్యుటేషన్, తదితర అంశాలపై రెవిన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023-2024 ఆర్థిక సంవత్సరానికి రూ.99.60 కోట్ల పన్ను వసూలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 37.52 కోట్ల రూపాయలు వసూలు చేసారని, మిగిలిన పన్నుల సేకరణ లక్ష్యాన్ని సాధించుటకు ప్రణాళిక బద్దంగా కృషి అన్నారు. ఆస్తి పన్నుతో పాటు నీటి పన్నుపై ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు.

# జిల్లా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ములుగు ఎమ్మెల్యే సీతక్క

8 పేజిల్లో...



*ములుగు, ప్రభాతవార్త :*

బంగాళ ఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై పడిందని జిల్లా అధికారులు, ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సీతక్క తెలిపారు. జిల్లా కలెక్టర్‌తో అధికారులు అప్ర మత్తం అయి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ందుక ఏర్పాట్లు చేయా లని ఆదేశించారు.

# అన్నదాతకు..... వాయుగుండం

## తుఫాను హెచ్చరికలతో రైతుల్లో ఆందోళన

### వర్షం కురిస్తే వరి పొలాలకు ప్రమాదం



నేలకొరిగిన వరి పంట వలన దిగుబడులు కూడా తగ్గే ఆస్కారం ఎక్కువగా ఉందని కంగారు పడుతున్నారు. ఇప్పటికే యంత్రాల ద్వారా నూర్చిన రైతులు ధానాన్ని రహదారులపై పోసి ఆరబెట్టుకుంటున్నారు. పరకాల మండలంలో వేల ఎకరాల్లో వరి సాగు చేయగా మండల పరిధిలోని గ్రామాల్లో

వివరాలు 8 లో..

*పరకాల-ప్రభాతవార్త:*

ఆరుకాలం కష్టంచి పండించిన పంట చేతికి అంది వచ్చే సమయానికి వాయుగుండం ప్రభావంతో వారి పంటపై ప్రభావం చూపెడుతుందని అన్నదాత పరిస్థితి ఆందోళన కలిగిస్తుంది. బంగాళ ఖాతంలో ఏర్పడిన వాయుగుండం నేపథ్యంలో అన్నదాత వెన్నులో మరోమారు వణుకు మొదలైంది. బుధవారానికి ఇది తుఫానుగా మారి ఈదురు గాలులలో పాటు భారీ వర్షాలు కురుస్తాయి అంటూ ప్రకటనలతో వరి పండించిన రైతులు భయందోళన చెందు తున్నారు. ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంటలు చేతికి వచ్చే సమయానికి వాతా వరణంలో ఈ పెను మార్పులతో ఎలాంటి నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు వరి పైరు నేలకొరగడంతో పోలమంతా చాపలా కనిపిస్తోంది. పంట కోద్దామంటే వర్షాలు పడతాయే మోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# తుఫానుపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

- జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

8లో..

*ములుగు, ప్రభాతవార్త :*

వాతావరణ శాఖ ద్వారా మైచాంగ్ తుఫాను హెచ్చరికలు జారీ అయినందున భారీ వర్షపాతంతో పాటు ఈదురు గాలులు సంభవించే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. కరంటు వైర్లు తెగిపడటం, స్తంభాలు విరిగి పడే ప్రమాదం ఉన్నందున

# ఉత్కంఠరకు తెర... రేవంతే సీఎం

**మొదటి పేజి తరువాయి**

కర్తగా వ్యవహరిస్తున్న కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికే శివకుమార్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి టాక్రే డిల్లీకి వెళ్లి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు కార్గేతో పాటు రాహుల్‌కు హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగిన ఎమ్మెల్యే అభిప్రాయ సేకరణల వివరాలను అదిష్టానానికి వెల్లడించడం వెనువెంటనే అదిష్టానం మెజార్టీ ఎమ్మెల్యే అభిప్రాయాలను పరిగణ లోకి తీసుకొని పోటి పడుతున్న సీఎం కుర్చీ కోసం పోటీ పడుతున్న బట్టి ఉత్తమ్‌లను డిల్లీకి పిలిపించు కొని ఏఐసిసి అధినేత కేసి వేణు గోపాల్ బుజ్జగించడం వారికి మంత్రి వర్గంలో తగిన గుర్తింపును ఇస్తా మని బుజ్జగించడంతో షీల్డ్ కవర్‌తో తిరుగు ప్రయాణమై హైదరా బాద్‌కు చేరుకున్నారు. కాగా కేసి వేణుగోపాల్ పత్రికా విలేకరుల సమావేశంలో రేవంత్‌నే సీఎల్పీ నేతగా హైకమాండ్ నిర్ణయించినట్లు ఈ నెల 7వ తేదిన రేవంత్‌రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకరం చేస్తారని వెల్లడించారు. దీంతో రెండు రోజులుగా నడుస్తున్న హైడ్రామాకు తెరపడింది.



### మంత్రి పదవి రేసులో ఓరుగల్లు మహిళా ఫైర్ బ్రాండ్స్....

కాగా గత రెండు రోజులుగా ఓరుగల్లులో మంత్రి పదవులు ఎవరికి వరిస్తాయనే చర్చ జోరందుకుంది. కాంగ్రెస్‌లో సీనియర్ నేతలు గర్జించే గళాలు అయినా మహిళా ఫైర్ బ్రాండ్స్‌గా పేరున్న ములుగు ఎమ్మెల్యే సీతక్క, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ పేర్లు ప్రధానంగా చర్చకు రావడంతో ఇరువురు మహిళా ఎమ్మెల్యేలకు మంత్రి వర్గంలో చోటుదక్కేనా అన్న చర్చ కాంగ్రెస్ శ్రేణుల్లో జోరందుకుంది. మరికొంత మంది సీనియర్లు అయినా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిలు సైతం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ఇటీవలనే బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరి పరకాల ఎమ్మెల్యేగా సీటు దక్కించుకొని గెలుపొందిన రేవూరి ప్రకాష్‌రెడ్డికి స్పీకర్ పదవి దక్కే ఛాన్స్ ఉన్నట్లు రేవూరి శిబిరంలో చర్చ కొనసాగుతోంది. అదేవిధంగా పాలకుర్తి నుంచి అతిపిన్న వయస్సులో మంత్రి ఎర్రబెల్లిని ఓడించిన మరో మహిళా యువ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి సైతం మంత్రి పదవి వరిస్తుందా అని పాలకుర్తి కాంగ్రెస్ శ్రేణుల్లో సైతం చర్చ జరుగుతోంది. మరి రేవంత్ టీమ్‌లో ఓరుగల్లు నుండి మంత్రి వర్గంలో చోటు ఎవర దక్కించు కుంటారో మంత్రి పదవి ఎవరిని వరిస్తుందో రెండు రోజుల్లో తేలనుంది.





# అటవీ గ్రామాలు అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజి తరువాయి**

**మేడారం, ప్రభాతవార్త :**

అటవీ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. అకాల వర్షాలు మంగళవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా పడుతున్నాయి. ఈ కారణ:గా వర్షాలు అధికంగా కురిసినచో వాగులు, వంకలు ప్రవహించే అవకాశం ఉందన్నారు. ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా వాగులు ఉప్పొంగి వంతెనలు తెగిపోకుండా ఆయా శాఖల అధికారులు ఏజెన్సీ గ్రామా లను సందర్శించి ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. తాడ్వాయి మండలం లోని జలగలంఛ, ఊరట్టం, దొడ్ల, బందాల వాగులపై అలెర్ట్ ఉండాలని పలు సూచనలు ఇచ్చారు. జలగలంఛ వాగు గతంలోనే తెగిపోయి నందు వల్ల తాత్కాలికంగా ఇసుక బస్తాలను వేసి రవాణా సౌకర్యాన్ని పునఃరుద్దరించారు. ఇదే ప్రధాన రోడ్డు వెంబడి దొడ్ల కొండాయి గ్రామాలు వాగు అవతల ఉన్నందున వాగు తెగిపోయి ప్రాణాంతకంగా మారింది. తాత్కాలికంగా దొడ్ల వంతెనకు ఇసుక బస్తాలతో పనులు చేపిస్తున్నారు. వర్షాల కారణంగా వరద నీరు వచ్చే ప్రమాదం ఉంది. కొందరు అధికారులు ఈ దొడ్ల గ్రామం వద్ద పరిశీలించి రాత్రి పూట గ్రామస్తులు ఇటువైపుగా రాకుండా అలర్ట్ చేయాలని అన్నారు. అదేవిధంగా అటవీ ప్రాంతంలో ఉంటున్న బంధాల గ్రామస్తులు లోపలికి వెళ్ళాలంటే వాగు దాటి వెళ్ళాలి. గ్రామ పంచాయతీ అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టి నిఘా ఉంచాలన్నారు. అకాల వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నందున లోతట్టు ప్రజలను జాగ్రత్తగా ఉండాలని స్థానికంగా మండల కేంద్రంలో



ఉంటున్న అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. రాబోయే 48 గంటల్లో భారీ వర్షాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో అన్ని శాఖల అధికారులు వారికి సూచించిన ఏరియాల వారీగా వాగుల పరిస్థితిని సమీక్షించి ఎప్పటికప్పుడు నివేదికలు సమాచారం తెలపాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్ అండ్ బీ ఈఈ వెంకటేశ్వర్లు, డీ.రఘువీర్, ఏఈ ప్రమోద్‌కుమార్, పలువురు కాంట్రాక్టర్‌లు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీబస్వరాజు సారయ్య జన్మదిన వేడుకలు

**పోచమ్మ మైదాన్, డిసెంబర్ 05 ప్రభాతవార్త**

నిరుపేదల నేస్తం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య జన్మదినం సందర్భంగా మంగళవారం 25వ డివిజన్ పరిధిలోని పోచమ్మ మైదాన్ జంక్షన్‌లోని శ్రీ సాయిబాబా మందిర్‌లో 25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయిబాబా ఆలయం ముందు అభిమానులు, కార్యకర్తల మధ్య బస్వరాజు శ్రీమాన్ భారీ కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ వేడుకలు ఎండి మస్తాన్ వరంగల్ గుమ్మడి శ్యామ్, బండారి సదానందం



ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిరబోయిన రాజు, గుమ్మడి టింకు, కిశోర్ చాగంటి శ్రీనివాస్, జనగాం రాము, చాగంటి వినయ్, జన్ను శ్యామ్, ఎమ్మెల్సీ సహాయకులు గుమ్మడి రాము, యువత తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

**-కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్**

**కరీంనగర్ ప్రభాతవార్త:**

కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని చెప్పారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో ఉండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు. జన సంచారం, అనుమతి పత్రాలలో పేర్కొబడిన పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్ తెలిపారు.

## 6,9తరగతుల సైనిక్‌స్కూల్ ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకోవాలి

**మహబూబాబాద్,డిసెంబర్5,ప్రభాతవార్త**

కోరుకొండ సైనిక్‌స్కూల్లో విద్యనభ్యసించేందుకు 6,9 తరగతులలో చేరే విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. ఈ మేరకు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఆన్‌లైన్‌లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్‌టిఎ.ఎసి.ఇన్ వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని రాతపరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మిలటరీ ఓరియంటేడ్ ఎడ్యుకేషన్ అందించాలన్న లక్ష్యంతో దేశవ్యాప్తంగా సైనిక పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులను విద్యాపరంగా, శారీరకంగా మానసికంగా నేషనల్ డిఫెన్స్ అకాడమి ప్రమాణాలకు తగినట్లుగా విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. సైనిక స్కూల్లో ప్రవేశాల కొరకు విద్యార్థులు ఏదైనా గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఐదు, ఎనమిదవ తరగతులలో చదువుతున్న బాలబాలికలు ధరఖాస్తు చేసుకోవడానికి అర్హులుగా పెర్కొన్నారు. 6వ తరగతిలో ప్రవేశం కోసం 31.3.2024 వరకు 10నుండి 12సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని అదేవిధంగా 9వ తరగతి కొసం 31.3.2024వరకు 13నుండి 15సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. ధరఖాస్తు ఫీజు జనరల్ లేదా డిఫెన్స్ విద్యార్థులు 650, ఎస్సి, ఎస్టి విద్యార్థులు రూ.500చెల్లించాలని తెలిపారు. ఈ నెల 16న చివరి తేది అని అర్హులైన విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## టీచర్ పోస్టుకు ధరఖాస్తుల ఆహ్వానం

**కేసముద్రంరూరల్,డిసెంబర్ 5,ప్రభాతవార్త**

మడలంలోని కల్వల ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఖాళీగా ఉన్న ఆంగ్ల అధ్యాపకుని పోస్టుకు ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబందిత సబ్జెక్టు నందు పి.జి, బిఈడి అర్హత కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు తమ బయోడేటా, సర్టిఫికెట్స్ జీరాక్స్ ప్రతులను కళాశాలలో ఈనెల 8 లోపు సమర్పించాలన్నారు. ఈ నెల 11న ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు ప్రిన్సిపాల్ నెం.9010378431 కు సంప్రదించాలన్నారు.

## పది పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

**మహబూబాబాద్ రూరల్,డిసెంబర్5,ప్రభాతవార్త**

పదొవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫీజు గడువును ఎలాంటి అపరాద రుసుం లేకుండా డిసెంబర్ 7వరకు చెల్లించవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి పబ్బరాజు రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాద రుసుంతో ఈనెల 14వరకు, రూ.200అపరాద రుసుంతో ఈ నెల 21వరకు రూ.500అపరాద రుసుంతో జనవరి 3వ తేదీ వరకు ఫీజు చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు ఎసిజిఈ మందుల శ్రీరాములును సంప్రదించాలన్నారు.

## డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి

### నగర మేయర్ గుండు సుధారాణి

### 34వ డివిజన్‌లో క్షేత్రస్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల పరిశీలన

**పోచమ్మ మైదాన్, డిసెంబర్ 05 ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. మంగళవారం బల్దియా పరిధిలోని 34వ డివిజన్ శివనగర్‌లోని పల్లవి హాస్పిటల్ వద్ద కొనసాగుతున్న డ్రైన్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామితో కలిసి మేయర్ పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయడానికి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్థానికంగా ఏర్పడిన డ్రైన్ నిర్మాణ సమస్యలను పరిష్కరించడానికి పట్టణ ప్రణాళిక విభాగ అధికారుల సమన్వయంతో పరిష్కరించి ఆ పనులు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. మిచ్‌జాం తుఫాన్ ప్రభావంతో వాతావరణ శాఖ నగరానికి ఆరెంజ్ ఆలెర్ట్ జారీ చేసిన నేపథ్యంలో అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షం కురిస్తే నీరు సులువుగా వెళ్లడానికి వీలుగా డ్రైనేజీలను ఎప్పటికపుడు శుభ్రంగా చెత్త తొలగించేలా చూడాలని ముఖ్య ఆరోగ్య అధికారిని మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమార స్వామి, సిఎంహెచ్ఓ డా.రాజేష్, ఈఈ శ్రీనివాస్, శానిటరి సూపర్ వైజర్ సాంబయ్య, శానిటరి ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు తిరుగులేని విజయాన్నిచ్చారు



**కేసముద్రం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**
అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి తిరుగులేని విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు పార్టీ రుణపడి ఉంటుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు అన్నారు. కేసముద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కెసిఆర్, మనుకోటలో శంకర్‌నాయక్‌ల నియంత పాలనకు చరమ గీతం పాడారని, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలకు కట్టుబడి కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్‌పార్టీతోనే తమకు న్యాయం జరుగుతుందని భావించిన ప్రజలు తమ ఓటు ద్వారా ఆ విషయాన్ని వెల్లడించారన్నారు. మానుకోట ఎమ్మెల్యేగా మురళీనాయక్ గెలుపుకు కృషి చేసిన నియోజకవర్గ ప్రజలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మాజీ పిసిసి సభ్యుడు దస్రునాయక్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, బండారు వెంకన్న, కదిరె సురేందర్, బండారు దయాకర్, పొలెపాక నాగరాజు, ఓలం రమేష్, సర్పంచ్ సాంబయ్య, ఉపసర్పంచ్ వెంన్న, ప్రవీణ్, సమ్మయ్య, అయుబ్‌ఖాన్, నవాజ్, సుమన్, విక్కి, ఎలేందర్, నరేష్, రియాజ్, శ్రీను, సురేస్, శ్రీనివాసరెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# అయ్యప్ప గుడిలో అన్న ప్రసాద వితరణ



**కేసముద్రం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**
కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో మంగళవారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు దామరకొండ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో తన తండ్రి రాందేవ్ జ్ఞాపకార్థం అయ్యప్ప మాలదారులకు ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భిక్ష స్వీకరించిన మాలదారులు ప్రవీణ్‌కుమార్ కుటుంబసభ్యులను ఆశీర్వదించారు. గురుస్వామిగా ఉన్న దేవాలయ అన్నదాన సేవాసమితి ప్రధాన కార్యదర్శి పొలెపెల్లి యాకుబ్‌రెడ్డి అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ చేపట్టిన ప్రవీణ్‌కుమార్, పుష్ప దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్, గురుస్వాములు ఎల్లగౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# గెలుపోటములు సహజం



**పెద్దవంగర, డిసెంబర్ 5, ప్రభాతవార్త**
గెలుపు ఓటములు సహజమని పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను, నాయకులను కాపాడుకునే బాధ్యత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుదని ఎవరు అధైర్యపడొద్దని మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. మంగళవారం మండలపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు తీసుకున్న నిర్ణయాన్ని గౌరవిస్తూ కట్టుబడి ఉంటామన్నారు. గతంలో ఎన్నడు జరుగనంత అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జరిగిందన్నారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో ప్రజల పక్షాన నిలబడి కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటామని, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల నిర్ణయాన్ని శిరసావహిస్తూ అధికారంలో లేకపోయినా ప్రజాసమస్యలపై పోరాటం కొనసాగిస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధపడోద్దని పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటానని దయాకర్‌రావు చెప్పారన్నారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఆలయ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, పాలకుర్తి యాదగిరిరావు, పాకనాటి సోమారెడ్డి, శ్రీరాంసుధీర్, పాకనాటి సునీల్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీరాంసంజయ్, వెంకన్న, జ్ఞానేశ్వరచారి, విజయపాల్‌రెడ్డి, ముజీబ్, నగేష్, మల్లిఖార్జునచారి, వెంకట్రామయ్య, సోమ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్ర విజ్ఞానంలో ఆసక్తి పెంపొందించుకోవాలి




**తొర్రూరు, డిసెంబర్ 05, ప్రభాతవార్త**
విద్యార్థులు చదువుతో పాటు శాస్త్ర విజ్ఞానంలో ఆసక్తి పెంపొందించుకోవాలని అన్నారు. మంగళవారం డివి జన్ కేంద్రంలోని శ్రీ నలంద పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాములు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నాసాకు సంబం ధించిన కిట్స్, విద్యార్థులు గత సంవత్సరంలో జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలలో ఆసక్తి పెంపొందిచుకొని గొప్ప శాస్త్రవేత్తలు గా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే వివిధ ప్రాజెక్టులను తయారు చేస్తూ వారి అసాధారణ ఆలోచనలతో నాసా దృష్టిని ఆకర్షించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డిన్ యాకన్న మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను కోరారు. నాసా ప్రాముఖ్యతను వివరిస్తూ వారిని ప్రోత్సహించారు. ఏ జీ ఎం రాంకి, జెడ్ ఏసి మహేష్, శ్రీహరి, పుష్ప, శ్వేతా రెడ్డి, అశ్విని, రాము, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చలి నుండి రక్షణకు వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**నెల్లికుదురు, డిసెంబర్ 5, ప్రభాతవార్త**
ప్రస్తుతం కురుస్తున్న వర్షానికి తీవ్రంగా చలి తీవ్రత పెరుగుతుండటంతో చలించిన తాము చలి నుండి రక్షణకు వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేసినట్లు బిజేపి యువ నాయకులు బాదావత్ సురేష్ నాయక్ దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....మండలంలోని మేచరాజుపెల్లి పెద్దతండలో నవభారత్ యూత్ ఆధ్వర్యంలో 12మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు విజయ్, బాలకృష్ణ, నెహ్రు, వెంకన్న, నరేష్, సురేష్, తరుణ్, నవీన్ పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## కొమ్మూరికి ఎమ్మెల్సీ ఇవ్వాలి

**బచ్చన్నపేట, డిసెంబరు 5 ప్రభాతవార్త :**
జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి ఎమ్మెలీ పదవి ఇచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. మంగళవారం బచ్చన్నపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధిష్టానం సీఎంగా రేవంత్‌రెడ్డి పేరు ప్రకటించడం హర్షనీయమని, రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రతాప్‌రెడ్డికి ఉన్నత పదవి ఇచ్చి జనగామ అభివృద్ధికి తోడ్పాటు అందించి ఆరు గ్యారంటీలు అమలుచేసి జనగామ అభివృద్ధికి సహకరించాలన్నారు.

## కేయూ గణితశ్త్రాస విభాగ పరిశోధకుడు యాకయ్యకు డాక్టరేట్



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 5 ప్రభాతవార్త :**
కేయూ గణితశాస్త్ర విభాగ పరిశోధకుడు యాకయ్యకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ యాకయ్య "ఎ స్టడీ ఆన్ ది కఫీషియంట్ ఇన్‌క్వాలిటీస్ ఫర్ సమ్ సబ్‌క్లాసెస్ ఆఫ్ అనాలిటిక్ ఫంక్షన్స్" అనే అంశంపై విభాగ సహాయ ఆచార్యులు డాక్టరన ఆర్.భార్గవిశర్మ పర్యవేక్షణలో పూర్తిచేశారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం బానాజీపేటకు చెందిన డాక్టర్ కె.యాకయ్య ప్రస్తుతం వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గణితశాస్త్ర విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్నారు. పలువరు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ యాకయ్యను అభినందించారు.

## ప్రపంచ నేల దినోత్సవం

### నేల పరిరక్షణపై అవగాహన కల్పించిన ఎస్సార్ యూనివర్సిటీ విద్యార్థినీలు




**నడికూడ, ప్రభాతవార్త:**
ప్రపంచ సాయిల్ డే సందర్బంగా నడికూడ మండల కేంద్రంలో ఎస్ఆర్ యూనివర్సిటీకి చెందిన అగ్రికల్చర్ విద్యార్థినీలు కార్యక్రమం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. మట్టి యెక్క ప్రాముఖ్యత గూర్చి వివరించారు. భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించాలంటే నేల పరిరక్షణ తప్పనిసరని నేల పరిరక్షణ ప్రతీ ఒక్కరి భాద్యత అని అవగాహన కల్పించారు. అదేవిదంగా వ్యవసాయ అనుభవ కార్యక్రమంలో భాగంగా రైతులకు వివిద రకాల పనిముట్లు, విత్తనాలు, గ్రీన్‌హౌజ్ నిర్మాణాలు, పునరుత్పాదక శక్తి ,సమీకృత వ్యవసాయ వ్యవస్థలు, హెర్బిసైడ్స్ , ఎరువులు, బయో ఎరువులు, వర్మీ కంపోస్టు గురించి ప్రదర్శన పెట్టి వాటి వల్ల లాభాలు రైతులకు తెలియజేశారు. గత మూడు నెలలుగా విద్యార్థులు గ్రామంలోనే ఉంటూ వ్యవసాయంలో వివిద అంశాలపై స్టడీ చేయడం జరుగుతుంది. పంటలలో నూతన విదానాలను, సేంద్రీయ పద్దతులను స్థానిక రైతులకు ప్రధర్శనలతో అవగాహన కల్పిస్తున్నారు. రైతులకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను అడిగి తెలుసుకోవడం జరుగుతుంది. గ్రామంలో ప్రాక్టికల్‌గా వ్యవసాయ పద్దతులపై చాలా నేర్చుకుంటున్నామని విద్యార్థులు తెలుపుతున్నారు. గ్రామంలోని రైతులు కూడా విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు జి మృదుల, డి నవ్యశ్రీ, పి ప్రణవి, న్శీనిజ, వై సాహితి, డి లికిత, కె దీప్తితో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులందరికి అందేలా ముందుండాలి

**జనగామ టౌన్, డిసెంబరు 5 ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే ప్రభుత్వ పథకాలు అర్హులందరికి అందేలా యువత, నిరుద్యోగులు ముందుండాలని, యువత, నిరుద్యోగుల త్యాగాల ఫలితమే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిందని యూత్‌కాంగ్రెస్ నాయకులు అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మెరుగ్గా పని చేశారని, అదేవిధంగా జనగామలో కాంగ్రెస్ పార్టీకి యువత ఓట్లు ఎక్కువ వచ్చేవిధంగా ఇంటింటా ప్రచారం చేసిన యూత్‌కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు శివరాజ్‌యాదవ్ ధన్యవాదాలు తెలియచేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే ప్రభుత్వ పథకాలు అర్హులందరికి అందేలా యువత, నిరుద్యోగులు ముందుండాలని కోరారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, యూత్‌కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ బనుక ప్రభాకర్, నర్మెట యూత్ కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ బుర్ర నరేష్, యూత్‌కాంగ్రెస్ జిల్లా సోషల్‌మీడియా కోఆర్డినేటర్ ప్రకాష్‌యాదవ్, ముఖ్యనాయకులు గంధమాల కమలాకర్, బైరగోని రఘు, బత్తుల శ్రీనివాస్, సాదం రమేష్, తోగరు పృథ్వి, రాజ్‌పత్తిప్రకాష్, జెల్లెల



శ్రీనివాస్, చల్లగొండ నరేందర్‌రెడ్డి, కన్నెబోయిన రమేష్, నీల రజనీకాంత్, సుంకరి దిలీప్, గుగ్గిళ్ల శ్రీధర్, బండ ప్రభాకర్, ధర్మేందర్, విష్ణు, నాగరాజు, అరవింద్, పవన్‌రాజ్, చిన్న, జిల్లెల్ల రాజశేఖర్, సాయిప్రకాష్, గద్దనవీన్, గాజుల రాజు, ఉమేష్, భాస్కర్, ప్రదీప్, ఫాజల్, వినోద్, విజయ్, గణేష్, శ్రావణ్, కార్తిక్, సతీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నియోజకవర్గం ప్రజలు ఇచ్చిన తీర్పు

**పాలకుర్తి, డిసెంబరు 5 ప్రభాతవార్త :**



పాలకుర్తి నియోజకవర్గం ఎంఎల్‌పీఐ రెడ్‌ఫ్లాగ్ అభ్యర్థి మాన్యపు భుజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ప్రజలు మార్పును కోరుకున్నారని, పాలకుర్తి నియోజకవర్గంలో కూడా ప్రజలు మార్పును కోరి డైనమిక్ యంగ్ లీడర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించార న్నారు. పాలకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందిన యశస్వినిరెడ్డి పాలకుర్తి అభివృద్ధికోసం ప్రజలకు అందుబాటులో ఉండాలని భుజేందర్ మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు తెలిపారు. రెడ్‌ఫ్లాగ్ అభ్యర్థిగా పాలకుర్తి బరిలో నిలిచినందుకు రోడ్డురోలర్ గుర్తుపై ఓట్లువేసిన పాలకుర్తి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రెడ్‌ఫ్లాగ్ పార్టీ నియోజకవర్గ అభివృద్ధికొరకు నియోజకవర్గ ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి సహకరిస్తుందని భుజేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# హస్తం అందరి నేస్తం..

**- సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికి చేరుతుంది**

**-డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్**

**దేవరుప్పుల, డిసెంబరు 5 ప్రభాతవార్త :**
దేవరుప్పుల మండలకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా



టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించిన పాలకుర్తి నియోజకవర్గ మండలపార్టీ అధ్యక్షులకు జిల్లా నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన ఆరు గ్యారంటీ పథకాలను త్వరలో అమలు పరుస్తుందని, కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు, పార్టీలకు అతీతంగా లబ్ధి చేకూరుతుందని, పార్టీ గెలుపుకు రేయింబవళ్లు కష్టపడి ప్రతీ ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి, అప్పుల సురేష్‌బాబు, బోనగిరి యాకస్వామి, గణేష్, ఓడపల్లి రవీందర్, ఆవుల సురంజన్, నాగరాజు, మాలతి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



**రఘునాథపల్లి, డిసెంబరు 5 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని ఖిలాషాపూర్ క్రాస్‌రోడ్ వద్దగల ఏఎస్ఆర్ గార్డెన్‌లో కార్ అసోసియేషన్ నూతన కమిటీని సభ్యులంతా కలిసి మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా కార్ అసోసియేషన్ మండల గౌరవ అధ్యక్షుడు ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, అధ్యక్షులుగా పెంతల సందీప్‌రెడ్డి, కుడికాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రేసు కుమార్, కార్యదర్శిగా ఇంతియాజ్, కోశాధికారిగా నాసగోని సుమన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఎర్రోళ్లకుమార్‌గౌడ్ మాట్లాడుతూ కార్ అసోసియేషన్ కమిటీని ఎన్నుకోవడం శుభపరిణామం అన్నారు. కార్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు అన్నివిధాల తాను అండగా ఉంటానని ఆయన తెలిపారు.

# రాజేందర్‌రెడ్డి చిత్రపటానికి యూత్‌కాంగ్రెస్ పాలాభిషేకం



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 5 ప్రభాతవార్త :**
కేయూ మొదటి గేటు వద్ద యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజేందర్‌రెడ్డి చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా యూత్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అలువాల కార్తిక్ మాట్లాడుతూ రాజేందర్‌రెడ్డి గెలుపుకు సహకరించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు విద్యార్థులకు నిరుద్యోగులకు అందరికి కూడా పాదాభివందనాలు తెలుపుతూ నగర అభివృద్ధికి అందరం కలిసి కట్టుగా గెలిపించుకున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి అందరం సహాయ సహకారాలు అందిస్తూ అభివృద్ధికి తోడ్పడుతూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీమా వినయ్‌కుమార్, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పసునూరి అరుణ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు ఎండి. షంషీర్‌బేగ్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రుపోద్దిన్, యూత్ కాంగ్రెస్ నాయకులు మని తేజ, సునీల్‌కుమార్, యూనస్ ఫయాజ్, యువజన కాంగ్రెస్‌నాయకులు, కాకతీయ యూనివర్శిటీ విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## పాగాల సంపత్‌రెడ్డి మృతి బాధాకరం



**బచ్చన్నపేట, డిసెంబరు 5 ప్రభాతవార్త :**
జనగామ జడ్పీచైర్మన్, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి హఠాన్మరణం బాధాకరమని జనగామ జిల్లా రైతుబంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్వగ్రామంలో సంపత్‌రెడ్డి పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దూడల కనకయ్యగౌడ్, రాజుగౌడ్, పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందరన, బొట్టు సుధాకర్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంపత్‌రెడ్డి పార్థీవదేహానికి నివాళులర్పించిన నాయకులు

**పాలకుర్తి, డిసెంబరు 5 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలకేంద్రం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి పార్థీవదేహానికి జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైనా సంపత్‌రెడ్డి హఠాన్మరణం బాధాకరం అన్నారు. 14ఏళ్లు కేసీఆర్‌వెంట సైనికుడిలా ఉండి పనిచేశారని, సంపత్‌రెడ్డి మరణం ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్తను కలచివేసిందన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా సంపత్‌రెడ్డి క్రియాశీలకంగా పనిచేశారని, పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చినా నిబద్ధతతో పనిచేస్తూ విజయంతం చేశారన్నారు. పార్టీ శ్రేణుల తరుపున తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంపత్‌రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు అని, కుటుంబానికి అన్నివిధాలుగా అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్, పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో సంబరాలు




**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 5 ప్రభాతవార్త :**
కేయూ మానవీయ శాస్త్ర భవనం వద్ద కాంగ్రెస్‌గెలుపు సందర్భంగా మంగళవారం యూనివర్శిటీ జేఏసీ అధ్యక్షుడు డాక్టర్ ప్రేమ్‌సుందర్, కేయూ ఎన్ఎస్‌యుఐ నాయకులు జేఏసీసభ్యులు డాక్టర్ గందశిరి రవీందర్‌గౌడ్, డాక్టర్ లాపాక సురేష్, డాక్టర్ చందర్‌రావు బాణసంచా కాల్చి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రేమ్ సుందర్ మాట్లాడుతూ నిరుద్యోగ విద్యార్థులను గోసపెట్టిన కేసీఆర్ పాలన పోవాలని అందుకోసం డాక్టర్ ప్రేమ్‌సుందర్ ఆధ్వర్యంలో జేఏసీ బృందంతో అనేక నియోజకవర్గాలలో కాంగ్రెస్‌ను గెలిపించుటలో గొప్ప పాత్ర పోషించాము అని ఊరూరా ప్రచారం చేశామని తెలిపారు. రాష్ట్రంలో జాబ్‌క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కేయూలో మాస్టార్జీ సాహిత్యంపై సదస్సు

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 5 ప్రభాతవార్త :**
విశ్వజన కళామండలి హైదరాబాద్, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయ సౌజన్యంతో ఈనెల 6వ తేదీన డాక్టర్ మాస్టార్జీ సాహిత్యం-సామాజికత అనే అంశంపై ఒకరోజు సదస్సు నిర్వహిస్తున్నట్లు కేయూ తెలుగు విభాగం అధిపతి సదస్సు సంచాలకులు ఆచార్య బన్న ఐలయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా, బుధవారం ఉదయం 10గంటలకు ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షతన జరిగే ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ కీలకోపన్యాసం ప్రొఫెసర్ గుండె డప్పు కనకయ్య, గౌరవ అతిథులుగా ప్రొఫెసర్ జీవి.రత్నాకర్, ప్రముఖ న్యాయవాది తలకొక్కుల రాజు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# పదవులు ఉన్నా లేకపోయినా ఎల్లప్పుడూ ప్రజాసేవకే కృషి చేస్తా

**-ప్రజా తీర్పును గౌరవిస్తున్న**

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

పదవులు ఉన్నా లేకపోయినా ఎల్లప్పుడూ ప్రజాసేవకే కృషి చేస్తానని,ప్రజా తీర్పును గౌరవిస్తున్నాని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.మంగళవారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ప్రజల తీర్పును గౌరవిస్తున్నానని,నా పని విధానంలో మార్పులు చేసుకోవాలని గమనించానని అన్నారు. అవినీతి రహిత ప్రజాపాలన అందించిన,పది సంవత్సరాల కేసీఆర్ పాలన కాలవాలన్నారు. ఉద్యమ సమయంలో కూడా ఓడిపోయానని అన్నారు. నర్సంపేట నియోజకవర్గ పరిధిలో అన్ని రకాల నిధులు తెచ్చానని,వందల సంఖ్యలో నాయకత్వం,వేల సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు, టెక్నికల్‌గా అవకాశం ఇవ్వకపోయిన ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు అవసరం లేదా ఐదేండ్లకోసారి వచ్చే నాయకుడిని ప్రజలు కోరుకున్నారా చర్చ జరగాలని అన్నారు.ప్రజలు నన్ను మరవచ్చు కాని నేను ప్రజలను మరువనని,నన్ను దెబ్బ కొట్టడానికి ఇద్దరు ఒక్కటయ్యారని అన్నారు.పార్టీ కోసం పదవులను వదులుకున్నా నని, పార్టీని ఎదురిసతే, నియోజకవర్గ పరిధిలో విజన్‌తో ముందుకు వెళ్లే అవకాశం లేకుండా పోయిందని అన్నారు.రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా పథకాలు తెచ్చానని,పాకాల,రంగాయ చెరువు కింద కాలువలు పూర్తి చేయాల్సిన పనులు చాలా పెండింగ్‌లో ఉన్నాయి,ఇప్పుడు గెలిచిన నాయకులు అవి పూర్తి చేయాలని కోరారు. నర్సంపేట నియోజకవర్గంలో 69 సెంటర్లలో పల్లె దవాఖానలు తెచ్చిన,పెండింగ్‌లో ఉన్న పనులు సకాలంలో పూర్తి చేయాలని కొత్త ప్రభుత్వంను కోరుతున్నానని అన్నారు.20 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జిలు పోరాడి తెచ్చి ఇటీవల శంకుస్థాపన చేసుకున్నాము వాటిని కూడా పూర్తి చేయాలని కోరారు.ప్రభుత్వ అవసరాలకు స్థలాన్ని గుర్తించాం,టెండర్లు పిలిచిన వాటిని పూర్తి స్థాయిలో నిర్మాణ పనులు చేయాలని అన్నారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చానని,రైతులకు,ప్రజలకు ఆపదలో,తుఫాను సమయంలో కూడా అందుబాటులో ఉన్న నాకు ప్రజలు ఈ స్థాయిలో తీర్పు ఇస్తారని ఊహించలేదని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా రైతులకు పంట నష్టపరిహారం ముఖ్యమంత్రితో కొట్లాడి తెచ్చిన బిడ్డనని అన్నారు.మహిళలకు,యవకులకు ఉపాధి కోసం ట్రైనింగ్ క్యాంపులు ఏర్పాటు చేశానని, ఎన్నో ఫైలెట్ ప్రాజెక్టులు తెచ్చిన ఘనత కూడా నాదేనని అన్నారు.నాకు రాజకీయలు రావు,ఉద్యమ నేపథ్యంలో వచ్చిన కాబట్టి నాకు కుట్రలు రావు కాబట్టే ప్రజలు నాకు ఈ తీర్పు ఇచ్చారని అనుకుంటా అయినా పాజిటివ్‌గా తీసుకుంటానని అన్నారు.ఎన్నో రకాలుగా డివిజన్‌ను అభివృద్ధి చేద్దామని డిజైన్‌లు తయారుచేసి పెట్టుకున్న,కానీ ప్రజల తీర్పు వల్ల



ఏమి చేయలేని పరిస్థితి,నర్సంపేటను వదిలిపెట్టి నేను ఎప్పుడు బయట ఉన్నది లేదు,ఎప్పుడు ప్రజలకు సేవ చేయడమే నాకు తెలుసని అన్నారు.ఎమ్మెల్యే అంటే ఒక బాధ్యతగా ప్రజల కోసం,కార్యకర్తల కోసం పని చేశానని అన్నారు.హార్టీ కల్చర్ యూనిట్ కోసం ఫారెస్టు అధికారులతో కేసులపాలయ్యాను.అయిన తగ్గకుండా నల్లబెల్లి మండలం కన్నారావుపేటలో రైతులతో మాట్లాడి భూమి సేకరించి హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు.పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన పనులు నేనేందుకు చేయాలని ఇప్పుడు గెలిచిన నాయకులు బావించకుండా ప్రజల కోసమైన పనులు పూర్తి చేయాలని కోరారు.నర్సంపేటలో వందల కోట్ల నిదులు మంజూరు చేసి ఉన్నాయి వాటిని ల్యాప్స్ చేయకండని అన్నారు. ప్యారాలాల్ డ్రైనేజీ కోసం 4 కోట్ల నిధులు మంజూరు అయింది, అది కూడా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం నా సంపూర్ణ సహకారం ఎప్పుడూ ఉంటుందని ప్రస్తుత ఎమ్మెల్యే గమనించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, నల్లా మనోహర్‌రెడ్డి, మునిగాల వెంకట్‌రెడ్డి, నామాల సత్య నారాయణ, గుంటి కిషన్, దార్ల రమాదేవి, బండి రమేష్, నాగిశెట్టి ప్రసాద్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాదులపై తగు జాగ్రత్తలు పాటించాలి

**దుగ్గొండి, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంత ప్రజలు సీజనల్ వ్యాదులపై తగు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ కిరణ్ రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఏఎన్ఎం ఆశాలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. కాచి వడపోసిన నీరు త్రాగాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన ఇంటి చుట్టు గుంతలలో నీరు నిల్వ ఉండకుండా



చూసుకోవాలన్నారు. మన పరిసరాల చుట్టు పగిలిన పెంకులు, సీసాలు, కొబ్బరిముక్కలు ఉంచుకోవద్దన్నారు. దోమలు రాకుండా దోమ తెరలు వాడాలన్నారు. గర్భిణీ స్త్రీల నమోదు సిబ్బంది చేయాలన్నారు. హెచ్ఐవిపై సిబ్బందికి అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ దావఖానాలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం మందులు అందిస్తారన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ భరత్, పృద్విరాజ్, దుర్గా, సీహెచ్‌వో సలోమి, పీహెచ్ఎన్ మనోజ, స్టాఫ్‌నర్సు సబిత, మంజుల, ఏఎన్ఎంలు రజిత, సరస్వతి, రోజ, బుజ్జమ్మ ప్రేమలత, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు గెలిచారు డబ్బు ఓడింది

**-వేముల సాంబయ్యగౌడ్**



**నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

ప్రజలు గెలిచారు డబ్బు ఓడిందని నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ 12వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జి వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి గెలుపు సందర్భంగా పట్టణంలోని 12వ డివిజన్లో మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మసూద్ బేగ్ మైనార్టీ నాయకులు ఆయోగ్‌ఖాన్ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించి కేక్ కట్ చేసి కార్యక్రమానిన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి క్లస్టర్ ఇంచార్జి మున్సిపాలిటి లీడర్ సాంబయ్యగౌడ్ పాల్గొని మాట్లాడుతూ రాభోయే ఐదేళ్ల ప్రభుత్వానికి ప్రజలకు మధ్యగా వారధిగా ఉండి దొంతి మాధవరెడ్డి ద్వారా ఈ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందించే విధంగా కృషి చేస్తామని ప్రజల ఆకాంక్ష మేరకు వచ్చిన తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతును పలిని చేతి గుర్తును గెలిపించాలని కాంగ్రెస్‌పార్టీ తరుపున ప్రజలందరికీ రుణపడి ఉంటామని మాధవరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్‌కుమార్, పాలయి రవి, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు కాసీం, డివిజన్ పెద్ద మనుషులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీతక్క గెలుపుతో తల నీలాలు ఇచ్చిన సదానందం

**వెంకటాపూర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**

ములుగు ఎమ్మెల్యేగా సీతక్క గెలువడంతో పాటు తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, అలా జరిగితే హనుమాన్ దేవాలయం సన్నిధిలో తల నీలాలు సమర్పించుకుంటానని ఎన్నికల ముందు వెంకటాపూర్ మండలంలోని అడవిరంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఉట్నూరు సదానందం మొక్కు కున్నారు. అనుకున్న కోరిక నెంవేరడంతో ఆయన మంగళవారం స్థానిక హనుమాన్ దేవాలయం వద్ద తల నీలాలు సమర్పించుకొని మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నాడు. పేద ప్రజల అభివృద్ధి కోసం పాటుపడే సీతక్క డిప్యూటి సిఎం కావాలని తాను మొక్కుకున్నానని సదానందం తెలిపారు.



# చిల్పూర్ జడ్పి చైర్ పర్సన్ భౌతికయానికి నివాళులర్పించిన డిసిసిబి మాజీ చైర్మన్

**ప్రభాతవార్త-సుబేదారి:**




చిల్పూర్ మండలానికి చెందిన చైర్ పర్సన్ పాకాల సంపత్ రెడ్డి హార్ట్ స్ట్రాక్‌తో మంగళవారం మరణించగా వారి భౌతికయానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగడ సాను భూతిని డిసిసిబి మాజీ చైర్మన్ శ్రీజంగా రాఘవరెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిల్పూర్ మండల పార్టీ అధ్యక్షులు గడ్డమీది సురేష్, జంగిడి అంజయ్య, జక్కుల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట-విజయవాడ మార్గంలో నడిచే పలు రైళ్లు రద్దు

**ప్రభాతవార్త-బాలసముద్రం:**

కాజీపేల-వరంగల్ రైల్వేస్టేషన్ల మధ్య జరుగుతున్న మూడోలైను పనుల కారణంగా కాజీపేట-విజయవాడ మార్గంలో నడిచే పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.గుంటూరు-సికింద్రాబాద్ ఇంటర్సిటీ ఈ నెల 10 నుంచి 18 వరకు, సికింద్రాబాద్-విజయవాడ శాతవాహన ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 7వ తేదీతో పాటు 10 నుంచి 18 వరకు, సికింద్రాబాద్-భద్రాచలం రోడ్డు కాకతీయ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 6వ తేదీతో పాటు,10 నుంచి 18 వరకు,ఆదిలాబాద్-తిరుపతి కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 5 నుంచి 19 వరకు రద్దు చేశారు.కాజీపేట- డోర్నకల్, డోర్నకల్-విజయవాడ ప్యాసింజర్ పుష్పుల్ రైళ్లను ఈ నెల 10 నుంచి 18, కాజీపేట-తిరుపతి,లింగంపల్లి నుంచి కాకినాడ వెళ్లే గౌతమి రైళ్లను కూడా ఈ నెల 10 నుంచి 18 వరకు రద్దు చేశారు.అలాగే గోల్కొండ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11 నుంచి 19 వరకు కాజీపేట వరకు మాత్రమే నడుస్తుంది.భద్రాచలం రోడ్ నుంచి బల్లార్షా వెళ్లే సింగరేణి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 6 నుంచి 8 వరకు,10 నుంచి 19 వరకు హసన్పర్తి రోడ్ వరకు మాత్రమే నడుస్తుందని వివరించారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది



**పరకాల, డిసెంబర్ 5, ప్రభాతావర్త**

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గండె వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.మంగళవారం పరకాల పట్టణంలోని కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని అర్చకులు కొమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు.పరకాల పట్టణానికి చెందిన మారేపల్లి రాహుల్య పృధ్వీరాజ్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.సాయంత్రం అల్పాహారాన్ని కట్కూరి దివ్య రాజ్ కుమార్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు.అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు.కార్తీక మాసం ప్రారంభం నుండి ఆలయంలో నిత్యం మహా అన్నదాన కార్యక్రమాలను దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ గండె వెంకటేశ్వర్లు తెలిపారు.స్వామి వారి దర్శనముకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అల్పాహారమును అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి, ఆలయ వంశానుగత అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకటయ్య, భక్తులు పాల్గొన్నారు.

# ఆకాల వర్షానికి అపారపంటనష్టం

**నర్సింహులపేట,డిసెంబర్ 5, ప్రభాతవార్త**

మండలంలో కురుస్తున్న ఎడతెరిపిలేకుండా వర్షానికి మండలంలోని వివిద గ్రామాల్లోని రైతుల వివిద పంటలు నీటిలో మునిగినష్టం జరిగినట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు.కాగ మండల కేంద్రంతోపాటు మండలంలోని ముంగిమడుగు,వంతడుపల గ్రామాలకు చెందిన వరిదాన్యం కొనుగోలు కేంద్రంల్లో రైతులు పోసిన వరిరాశులు నీటిలో మునిగిపోవడంతో తీవ్రనష్టం వాటిల్లినట్లు రైతులు వాపోతున్నారు.

# దొంతి గెలుపు బిఆర్ఎస్ నాయకులకు చెంపపెట్టు

**చెన్నారావుపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

లీడర్లు, క్యాడర్లు లేదంటూ చులకనగా మాట్లాడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి గెలుపు వారికి చెంపపెట్టులాంటిదని చెన్నారావుపేట కాంగ్రెస్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్ అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో మంగళవారం ఆ పార్టీ నాయకులు స్వీట్ల పంపిణి చేసి విజయోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారావుపేట గ్రామంలో 978 ఓట్ల మెజార్టీ సాధించారన్నారు. ఇందుకు మహిళలు, కుల సంఘాలు, యువకులు, విద్యార్థులు, కార్యకర్తలు, అభిమానులు ఎంతో సహకరించారన్నారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ద్వారా లబ్ధి జరిగేలా చేస్తామన్నారు. గతంలో దొంతి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే కుల సంఘాలకు భవనాలు మంజూరి చేయించామన్నారు. నాడు నిర్మాణం చేపట్టిన భవణాలు ఇప్పటి వరకు పూర్తికాలేదన్నారు. అలాంటి వాటిని పూర్తి చేయిస్తామన్నారు. అలాగే సీనియర్ నేత ఎమ్మెల్యే దొంతికి మంత్రి వర్గంలో అవకాశం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు బొంత శ్రీనివాస్, మెంతుల రమేష్, హంస భద్రయ్య, కుండె కుమారస్వామి, కోరె కుమారస్వామి, మాచర్ల ఎల్లగౌడ్, తోట రాము, యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు లక్క రాజు, చిట్టె రవి, జోరు వీరయ్య, గుగులోతు ఈరయ్యనాయక్, చెవ్వవెంకన్న, కోల విజయ్, సంకటి చంద్రమౌళి, వనపర్తి శోభన్వకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## దొంతి గెలుపు నర్సంపేట అభివృద్ధికి మలుపు

**నల్లబెల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



నర్సంపేట ఎమ్మెల్యేగా రెండోసారి గెలుపొందిన దొంతి మాధవరెడ్డి గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధన బలం కంటే ప్రజాబలం గొప్పదని నియోజకవర్గ ప్రజలు దొంతిని గెలిపించి ప్రజావిజయంగా చరిత్ర పుటంలో నిలిచేలా చేశారని గెలుపునకు సహకరించిన ప్రజాదేవుళ్లందరికి తాను కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. మండలంలోని నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు యువజన సంఘం నాయకులు, మండల నాయకులు దొంతి గెలుపు కోసం కృషి చేసి ప్రతి మండలంతో పాటు మెజార్టీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. రాభోయే రోజుల్లో రాష్ట్రంలోనే నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలిచేలా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేస్తాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్గౌడ్, నాయకులు చరణ్సింగ్, మండల ఉపాధ్యక్షుడు పెంతల కొమురారెడ్డి, మోహన్, క్లస్టర్ ఇంచార్జులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిచాంగ్ తుఫాన్పై అధికారులు అప్రమత్తంగా

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



మీ చౌంగ్ తుఫాన్పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. రాష్ట్రంలో మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రాగల 48 గంటల్లో భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో చెరువులు, వాగులు పొంగిపొర్లే అవకాశం ఉన్నందున ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని లోతట్టు ప్రాంతాలను గురించి అక్కడి ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు పునరావాసానికి కూడా తగిన ముందస్తుగా చర్యలు తీసకోవాలని తుఫాన్ ప్రభావం వల్ల ఉదయం నుంచి నర్సంపేటలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు. యుద్ధ ప్రాతిపాదికన సహాయక చర్యలు అందించేందుకు అధికార యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలి. అవసరమైతే ఎన్డిఆర్ఎఫ్ బృందాల సంఖ్యను పెంచుకోండి తుఫాన్ ఎఫెక్ట్ ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు. తుఫాన్ కారణంగా ఎమైనా ఇబ్బందులు తలెత్తితే అధికారు ఏర్పాటు చేసిన కాంట్రోల్ రూమ్ నెంబర్కు కాల్ చేయండి. తుఫాన్ ప్రభావం వల్ల రైతులు ఆందోళన పడొద్దు. అదైర్యపడోద్దు. కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# దొంతికి కేబినేట్లో చోటు కల్పించాలి

**-యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్**

**నెక్కొండ, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గంలో సమూచిత స్థానాన్ని కల్పించాలని యూత్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్ కోరారు. మంగళవారం నెక్కొండలో పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకున్నా ఇండిపెండెంట్గా నిలబడి గెలిచి అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని ఆశలు చూపించిన లొంగకుండా తను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీకే వచ్చి ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని కాపాడిన గొప్ప నాయకుడు దొంతి మాధవరెడ్డి అన్నారు. సర్పంచ్ స్థాయి నుండి ఎదిగిన మచ్చ లేకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పూర్తి అవగాహన పట్టు ఉన్న నాయకుడు దొంతి మాధవరెడ్డికి రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు ఈదునూరి దిలీప్, చినురి క్రాంతి, సింగం శ్రీకాంత్, విజయ్, యట వినిత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులు ఈకెవైసి నమోదు చేయించుకోవాలి

**నల్లబెల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ఆదేశానుసారం గ్యాస్ వినియోగదారులు సమీప ఏజెన్సీల వద్ద ఈకేవైసి ఆధునీకరణ నమోదు చేయించుకోవాలని జ్యోతిభారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకురాలు గాదె సునీత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ భారత్ పెట్రోలియం ఆదేశానుసారం మండల కేంద్రంలోని జ్యోతిభారత్ గ్యాస్ ఏజెన్సీలో ఈకేవైసి ఆధునీకరణ చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమం డిసెంబర్ నెల మొత్తం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. వినియోగదారులు తమ ఆధార్ వర్జినల్తో పాటు గ్యాస్ పాస్ పుస్తకం కార్యాలయానికి తీసుకొచ్చి వేలిముద్ర ద్వారా ఆధార్ కార్డుతో గ్యాస్ కనెక్షన్ను సవీకరణ చేసుకోవాలని ఆమె కోరారు. అదేవిధంగా గ్యాస్ బుక్ చేసుకునేందుకు కొత్త మొబైల్ నెంబర్లు పెట్టి 7715012345, 7718022345 నెంబర్లకు ఆన్లైన్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చున్నారు.

## ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతన్నల అగచాట్లు

**చెన్నారావుపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

ఆరుగాలం పండించిన వరి ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. మండలంలో గత కొద్ది రోజుల నుండి వరికోత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఓ పక్క వానమబ్బులు దోబూచలాడుతుండటంతో రైతులు యంత్రాల సహాయంతో వరికోత పనులు కొనసాగిస్తున్నారు. వాతావరణంలో గంట గంటకు మారుతున్న పరిస్థితుల మూలంగా రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పండించిన వరి పంట చేతికందే దశలో ఇలా వాతావరణం సూచనలతో దిగాలు పడుతున్నారు. ఇప్పటికే గ్రామాల్లో రైతులు కల్లాల్లో ధాన్యాన్ని రాశులుగా పోసుకున్నారు. మంగళవారం ఉదయం నుండి చెదురు ముదురుగా కురుస్తున్న వర్షంతో నానా తంటాలు పడుతున్నారు. ధాన్యంపై పరదాలు ఉంచి కాపాడుకుంటున్నారు. వర్షం కురుస్తుండటంతో యంత్రాల సహాయంతో వరికోతలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. కొద్దిపాటి వర్షానికే రైతులు ఇబ్బంది పడుతుంటే భారీ వర్షాల సూచనలతో రైతులు మరంత దిగాలు పడుతున్నారు. ఒక్క వరిపంటకే కాకుండా ఈ వర్షాలు మిరప, పత్తి వంటి పంటలకు కూడా నష్టం వాటిల్లుతుందని వాపోతున్నారు.



## మహిళలు ఆర్థికాభివృద్ధి వైపు అడుగులు వేయాలి

**-రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్ నర్సింహస్వామి**

**చెన్నారావుపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



మహిళలు నెల వారి పొదుపులతో పాటు త్వరితగతిన ఆర్థికాభివృద్ధి వైపు అడుగులు వేయాలని రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్ నర్సింహస్వామి అన్నారు. చెన్నారావుపేట మండలాన్ని మంగళవారం సందర్శించారు. గ్రామీణ పేదరిక నిర్మూళన సంస్థ ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజి అంశాలపై పరిశీలించారు. అలాగే ప్రాజెక్టు, యాప్ల నిర్వాహణపై క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థిక ప్రగతి సాధించినప్పుడే కుటుంబం బలంగా ఉంటుందన్నారు. నాటిని నేటికి వారిలో ఎంతో మార్పు వచ్చిందన్నారు. ప్రభుత్వం నుంచి బ్యాంకుల నుండి రుణాలు తీసుకుంటూ సకాలంలో తిరిగి చెల్లిస్తున్నారన్నారు. తీసుకున్న రుణాలను వృదా చేయకుండా వాటిని వ్యాపార దృక్పథంతో చూడాలన్నారు. తద్వార ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. కాగా ఇందుకు సంబందించిన లింకేజి యాప్ల నిర్వాహణ క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఇందుకు సిబ్బంది తమవంతు కృషి చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్, బ్యాంక్ లింకేజి మేనేజర్ అనిత, ఏపీఎం ఈశ్వర్, ఈసీలు కట్టయ్య, మంజుల, శ్రీలత, సిబ్బంది రజిత, వీవోఏలు, అనిత, ఆమని, తదితరులు పాల్గొన్నారు.

## దొంతి గెలుపుపై ప్రత్యేక పూజలు

**నల్లబెల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం కార్యకర్త త్రికొవల రామ్మోహన్ మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలను దేవునికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందేందుకు ఎమ్మెల్యే మాదన్నతోనే సాధ్యమవుతుందని ప్రజలు గ్రహించి గెలిపించారని ఆయన గుర్తు చేశారు. మాదన్నగెలుపుకు కారణమైన నియోజకవర్గ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మాసంపల్లి అఖిల్, గోవర్ధన్, వైకుంఠం, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల సేకరణలో వేగం పెంచండి

**ట్రేడ్ వసూళ్లలో పురోగతి సాధించాలి**
**స్మార్ట్ సిటీ చిహ్నాలను పరిశీలన**
**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**
**ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశం**
**సానిటరీ ఇన్స్పెక్టర్ సర్కిళ్ల వారీగా**
**పన్నులు, దస్త్రాల పరిష్కరణలపై**
**అధికారులతో సమీక్షా సమావేశం**



వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 05
ప్రభాతవార్త

పన్నుల సేకరణలో వేగం పెంచి గడువులోగా నిర్ధేశిత లక్ష్యాన్ని సాధించాలని జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. మంగళవారం జిడబ్ల్యుఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో సర్కిళ్ల వారీగా పన్నుల సేకరణ, దస్త్రాల పరిష్కరణ, మ్యుటేషన్, తదితర అంశాలపై రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023 24 ఆర్థిక సంవత్సరానికి రూ.99.60 కోట్ల పన్ను వసూలు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు రూ.37.52 కోట్ల రూపాయలు వసూలు చేశారని, మిగిలిన పన్నుల సేకరణ లక్ష్యాన్ని సాధించుటకు ప్రణాళిక బద్దంగా కృషి అన్నారు. ఆస్తి పన్నుతో పాటు నీటి పన్నుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

మహానగర పరిధిలో క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బంది మ్యుటేషన్ అయిన కొత్త గృహాలను గుర్తించి అస్సెస్మెంట్ రివైజ్‌టాక్స్ విధించి బల్దియా ఆదాయం పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. సిటిజన్ చార్టర్‌ను పటిష్టంగా అమలు చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా ఖాళీ స్థలాలను ఇంటినెంబర్లు కేటాయింపు, ఆస్తిపేరు మార్పిడి, బైఫరేషన్, కొత్త అసెస్మెంట్ తదితర విజ్ఞాపనలు, వినతులు, ఇతర సమస్యలను గడువులోగా పరిష్కరించే విధంగా రెవెన్యూ ఆఫీసర్లు, ఉప కమిషనర్లు ఎప్పటికపుడు పర్యవేక్షించాలని అన్నారు.

**పారిశుధ్య అధికారులు, సిబ్బందితో సమావేశం**

అనంతరం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో పారిశుధ్య అధికారులు, సిబ్బందితో జరిగిన సమావేశంలో సమర్దవంతంగా నిర్వహించుటకు కమిషనర్ తగు సూచనలు చేశారు. ట్రేడ్ వసూళ్లలో అధికారులు సిబ్బంది పురోగతి సాధించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రేడ్ వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి ముందుకు వెళ్లాలని, బల్దియా వ్యాప్తంగా 31482 ట్రేడ్‌ల రూ.9కోట్ల 60 లక్షల వసూళ్లు మాత్రమే జరిపారని, అత్యధికంగా బకాయిలు ఉన్న ట్రేడ్‌ల వసూళ్ల లక్ష్యంగా వసూళ్ల జరిపేలా రూట్ మ్యాప్ సిద్ధం చేసి వసూళ్ల లక్ష్యంగా వసూళ్ల జరిపేలా రూట్ మ్యాప్ సిద్ధం చేసి వసూళ్ల చేయాలని, క్షేత్రస్థాయిలో తాను కూడా ఆకస్మికంగా పర్యటించి ట్రేడ్ వసూళ్ల తీరును పరిశీలించడం జరుగుతుందని, ట్రేడ్ చెల్లించకపోతే మున్సిపల్ చట్టం సెక్షన్ 264 ప్రకారం షాప్‌ను సీజ్ చేసే అధికారం ఉంటుందని, సెక్షన్ 269 ప్రకారం ఆరు నెలల వరకు జైలు శిక్ష కూడా విధించ వచ్చునని అన్నారు.

**స్మార్ట్ సిటీ చిహ్నాలు పరిశీలించిన కమిషనర్**

గ్రేటర్ వరంగల్ మహా నగరంలో స్మార్ట్ సిటీకి చెందిన చిహ్నాలు (ఎంబ్లమ్స్)ను బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా మంగళవారం ప్రధాన కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ అఫైర్స్ వారి ఆదేశాల మేరకు స్మార్ట్ సిటీ ప్రాజెక్టు సంబంధ అభివృద్ధి పనులు పూర్తయిన కొనసాగుతున్న ప్రాంతాల్లో చిహ్నాల (ఎంబ్లమ్స్)ను ఏర్పాటు చేయాలని సూచించడం జరిగిందని, ఈ నేపథ్యంలో బల్దియా పరిధిలోని రోడ్డుల, ఫుట్‌పాత్‌లలో సుమారు 500 ప్రాంతాల్లో వీటిని ప్రదర్శించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ సమవేశాల్లో అదనపు కమిషర్ అనిసుర్ రషీద్, ముఖ్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేష్, ఉప కమిషనర్‌లు రవీందర్, కృష్ణ రెడ్డి, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ సంజయ్ కుమార్, డిఇ రమికుమార్ స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి, ఐటి రమేష్, శానిటరి సూపర్ వైజర్లు, ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి



నెక్కొండ, డిసెంబర్ 5, ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండి ఐలయ్య ప్రమాధవశాత్తు గాయపడగా విషయం తెలుసుకున్న నర్సంపేట పీసీసీ సభ్యులు డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జి సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించి ఆరోగ్యవ పరిస్థితి తెలుసుకోవడం జరిగింది. ఆయనతో పాటు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి పరామర్శించారు.

## నేషనల్ హ్యూమన్ రౌట్స్ కౌన్సిల్ వరంగల్ జిల్లా అధ్యక్షునిగా డ్యాగల శ్రీనివాస్



నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ పి.సంపత్‌కుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అయిలినేని శ్రీనివాసరావు నేషనల్ హ్యూమ్ రైట్స్ కౌన్సిల్ వరంగల్ జిల్లా అధ్యక్షునిగా నర్సంపేట పట్టణానికి చెందిన డ్యాగల శ్రీనివాస్‌ను నియమిస్తున్నట్లు నియామక పత్రంతో పాటు ఆ సంస్థకు చెందిన గుర్తింపు కార్డును జారీ చేసినట్లు డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నేషనల్ హ్యూమెన్ రైట్స్ జిల్లా అధ్యక్షునిగా నియమించనందుకు జాతీయ అధ్యక్షులు సంపత్‌కుమార్‌కి, అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు ఐలినేని శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆ రెండు గ్రామాల్లో సమస్యలపై నిర్లక్ష్యమెందుకో..?



మేడారం, ప్రభాతవార్త :

ఆ రెండు గ్రామాలలో సమస్యలపై నిర్లక్ష్యం ఎందుకని ఆరోపణలు వస్తున్నాయి. అటవీ గ్రామాలు అయినందుకెమో పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులే ఆరోపిస్తున్నారు. గతంలో పారిశుద్ధ్య పనులు చేసేది. ఇప్పుడు ఉద్యోగ భద్రత జరిగింది. ఇక ఎవరితో ఏమవుతుంది అనే ధీమాలో వాళ్ళు ఉన్నారంటున్నారు. పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదు. రోడ్లన్ని అధ్వానంగా మారాయి. గ్రామపంచాయతీల బాధ్యతను వివిధ శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ సైతం గతంలోనే సూచించారు. ఆ మాటను అప్పుడే విని బయటకు వచ్చాక గాలికి వదిలేశారనే విమర్శలు వస్తున్నాయి. ఆదివాసీ గిరిజనులు ఏమీ పట్టించుకోరని పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. సర్పంచ్‌లు బాధ్యతలు ఏమీ లేవు అన్నట్లుగా ఉంది. గ్రామాలలో నెలకొన్న సమస్యలను పట్టించుకోవాలి. అసలు గ్రామ సభల నిర్వహణ చేపట్టడం లేదు. ఇవ్వన్ని జరిగేది ఏడాది క్రితం కాలంలోనే ప్రస్తుతం ఇప్పుడు మాత్రం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. అటవీ గ్రామాలు ఇక్కడికి తనిఖీ కోసం పై ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ అసలే సందర్శించరు. ఇక మనల్ని ఎవ్వరూ పట్టించుకోరనే ధీమాతో ఉన్నారు. మండల కేంద్రానికి దూరంగా 40 కిలోమీటర్ల దూరంలో లింగాల ఉంది. కొడిశెల నుండి మరొక 15 కిలోమీటర్లు బంధాల పరిధి గ్రామాలు ఉన్నాయి. సర్పంచ్‌లు దుబార అయ్యారు. కార్యదర్శులు మాత్రం సమస్యలను గాలికి వదిలేశారని స్థానికులే అంటున్నారు. గ్రామాలలోని నివసిస్తున్న ప్రజలు ఆరోగ్య పరిస్థితులను, బాగోగులను పంచాయతీ అధికారులే చూడాల్సి ఉంటుందని అంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



చెన్నారావుపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన సంఘటన మండలంలోని జల్లి గ్రామ బస్టాండ్ సమీపంలో జరిగింది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. దుగ్గొండి మండలం మందపల్లి గ్రామానికి చెందిన వరికెల కృష్ణాకర్‌తో పాటు మరోవ్యక్తి ద్విచక్ర వాహనం నుండి నర్సంపేట నుండి నెక్కొండకు వెళుతున్నాడన్నారు. ఈ క్రమంలో జల్లి బస్టాడ్ వద్ద ప్రధానరహదారిపై ఎడ్లబండిని డీకొట్టాడన్నారు. ఈ ప్రమాదంలో కృష్ణాకర్‌కు గాయాలు కాగా వెంటనే చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు.

## తుఫాను పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

-జిల్లా ఎస్పీ గౌస్ ఆలం



ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:

వాతావరణ శాఖ ద్వారా మైచాంగ్ తుఫాను హెచ్చరికలు జారీ అయినందున భారీ వర్ష పాతంతో పాటు వీధురు గాలులు సంభవించే అవకాశం ఉన్నందున ములుగు జిల్లా ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కరెంటు వైర్లు, చెట్లు విరిగి పడే ప్రమాదం ఉన్నందున అవసరం అయితే తప్ప ఇంటి నుండి బయటికి రావద్దని ములుగు జిల్లా ప్రజలకు ఎస్పీ హెచ్చరించారు.

**-వరద ముందస్తు చర్యలు**

ములుగు ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలో ఒక్కోటి డీడీఆర్ఎఫ్(డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్-జిల్లా విపత్తు రక్షణ బృందం) టీమ్‌ను ఉంచడం జరుగుతుందని, వీరితోపాటు పోలీస్ స్టేషన్ అధికారులు సైతం తాడు, ట్యూబ్‌లు విజిల్స్ టార్చ్ లైట్లు పెట్రోల్ వుడ్ కట్టర్స్ మొదలైన ప్రాథమిక వస్తువులు సిద్ధంగా ఉంచుకోవాల న్నారు. స్టేషన్ హౌస్ అధికారులు వారి వారి పరిధిలో తుఫాను సంబంధిత సమస్యలకు సంబంధి ంచిన సమాచారాన్ని పొందడంలో చురుకుగా వ్యవహరించాలని రోడ్లపై చెట్లు విరిగి పడితే వాటిని తొలగించ దానికి తగు ముందస్తు చర్యలు చేపట్టాలని అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షపాతం నమోదు అయితే వెంటనే దగ్గరలోని ఎత్తైన సురక్షిత ప్రదేశానికి చేరుకోవాలని ప్రమోదం అనిపిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించవలసిందిగా జిల్లా ఎస్పి గౌస్ అలం కోరారు.

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రగతిచక్రం అవార్డులు

ప్రభాతవార్త- బాలసముద్రం:

రీజియన్‌లోని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డుల ప్రధానోత్సవం వరంగల్ 1 డిపోలో జరిగింది. జులై, ఆగస్టు, సెప్టెంబర్ త్రైమాసికంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులు వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీలత చేతుల మీదుగా అందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది అందరు కష్టపడి పనిచేస్తున్నారని, దసరా దీపావళి ఎలక్షన్ల సందర్భంగా సిబ్బంది అందరూ ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా బస్సులు నడిపి ప్రయాణికులు అందర్ని సమర్ధవంతంగా తరళించాలని,



ఈ సందర్భంగా శ్రావణమాసం, రాఖీ ఛాలెంజ్ సాధించిన వరంగల్ రీజియన్ ఉద్యోగులు అదే స్ఫూర్తితో ముందు ముందు కూడా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం మాధవరావు, డిప్యూటి ఆర్ఎంవో కేశరాజు భానుకిరణ్, ఏవో, పివో తొమ్మిది డిపోల మేనేజర్లు సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# తుఫానుపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజి తరువాయి

వాతావరణ శాఖ ద్వారా మైచాంగ్ తుఫాను హెచ్చరికలు జారీ అయినందున భారీ వర్షపాతంతో పాటు ఈదురు గాలులు సంభవించే అవకాశం ఉన్నందున జిలా ్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. కరంటు వైర్లు తెగిపడటం, స్తంభాలు విరిగి పడే ప్రమాదం ఉన్నందున అవసరం అయితే తప్ప ఇంటి నుండి బయటికి రావద్దని ఆయన హెచ్చరించారు. ములుగు, ఏటూరు నాగారం సబ్ డివిజన్ ల పరిధిలో ఒక్కోటి డీడీఆర్ఎఫ్ టీంను ఉంచడం జరుగుతుందని వీరితో పాటు పోలీస్ స్టేషన్ అధికారులు సైతం తాడు, ట్యూబులు, విజిల్స్, టార్చ్ లైట్లు, పెట్రోల్ వుడ్ కట్టర్స్ మొదలైన ప్రాథమిక వస్తువులు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ హౌజ్ అధికారులు వారి వారి పరిధిలో తుఫాను సంబంధిత సమస్యలకు సంబంధించిన సమా చారాన్ని పొంద డంలో చురుకుగా వ్యవహ రించాలని రోడ్ల పై చెట్లు విరిగి పడితే వాటిని తొల గించడానికి



తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. మరీ ముఖ్యంగా జంపన్న వాగు, గుండ్ల వాగు, ప్రధాన చెరువులు, గోదావరి నది పరిసరాలలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భారీ వర్షాపాతం నమోదు అయితే వెంటనే దగ్గర లోని ఎత్తైన సురక్షిత ప్రదేశానికి చేరు కోవాలని ప్రమాదం అనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# అన్నదాతకు వాయుగుండం

మొదటి పేజి తరువాయి

పరిస్థితి ఆందోళన కలిగిస్తుంది. బంగాళ ఖాతంలో ఏర్పడిన వాయు గుండం నేపథ్యంలో అన్నదాత వెన్నులో మరో మారు వణుకు మొదలైంది. బుధవారానికి ఇది తుఫానుగా మారి ఈదురుగాలులలో పాటు భారీ వర్షాలు కురుస్తాయి అంటూ ప్రకటనలతో వరి పండిం చిన రైతులు భయందోళన చెందు తున్నారు. ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంటలు చేతికి వచ్చే సమయానికి వాతా వరణంలో ఈ పెను మార్పులతో ఎలాంటి నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల



కురిసిన వర్షాలకు వరి పైరు నేలకొరగడంతో పోలమంతా చాపలా కనిపి స్తోంది. పంట కోద్దామంటే వర్షాలు పడతా యేమోనని రైతులు ఆందోళన చెందు తున్నారు. నేలకొరిగిన వరి పంట వలన దిగుబడులు కూడా తగ్గే ఆస్కారం ఎక్కువగా ఉందని కంగారు పడుతున్నారు. ఇప్పటికే యంత్రాల ద్వారా నూర్చిన రైతులు ధానాన్ని రహదారులపై పోసి ఆరబెటుకుంటున్నారు. పరకాల మండలంలో వేల ఎకరాల్లో వరి సాగు చేయగా మండల పరిధిలోని గ్రామాల్లో మంచి దిగుబడులు వస్తాయని ఆశించిన రైతులకు ఆశ భంగం కలిగించే విధంగా ముంచు కొస్తున్న తుఫాను ఒకవైపు తుఫాను ప్రకటనలతో రైతుల వెన్నులో వణుకు పుట్టు కొస్తుంటే మరోవైపు ధాన్యం కొనుగోలు చేయ డానికి ప్రభుత్వం కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని రైతులు పేర్కొంటున్నారు. దీంతో వేరేదారి లేక రైతులు ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయిస్తూ హడావుడిగా ధాన్యం విక్ర యించు కుంటున్నారు. ఇప్పటికైనా అధి కారులు స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# మాధవరెడ్డికి మంత్రి పదవి ...?

నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న తరుణంలో నర్సంపేట నుంచి అనూహ్యంగా విజయం సాధించిన దొంతి మాధవరెడ్డికి క్యాబినెట్లో మంత్రి పదవి దక్కే అవకాశం ఉందని పలువురు బాహాటంగా చర్చించుకుంటున్నారు. రాజకీయంలో మంచి అనుభవం ఉండి రాజకీయ కురువృద్ధుడిగా పేరుపొందిన మాధవరెడ్డికి ఏ పదవి ఇచ్చినా సమర్ధవంతంగా నిర్వహిస్తాడనే వాధన కూడా ఉంది. 40 ఏండ్ల రాజకీయ చరిత్రలో సర్పంచ్గా డీసీసీబీ చైర్మన్గా కాంగ్రెస్ పార్టీలో జిల్లా పార్టీ అధ్యక్షునిగా పీసీసీ సభ్యులు, ఏఐసిసి సభ్యునిగా అపార అనుభవాన్ని గడించారు. నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేటంలోని అమీనాబాద్ గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన మాధవరెడ్డికి వ్యవసాయంతో అనుభవం ఉన్నందున ఆయనకు వ్యవసాయశాఖ మంత్రి ఇస్తారనే సంకే తాలు వస్తున్నాయి. నర్సంపేట నుంచి డిల్లీ వరకు రాజకీయ ప్రస్థానం కొసాగించిన మాధవరెడ్డికి రాజకీయ రంగంలో మెలుకువలతో పాటు వ్యవసాయ రంగంలో మెలుకువలు రైతుల సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిగా పేరుపొందాడు. డివిజన్లో ఎన్నో



ఏళ్లుగా కార్యకర్తలతో పాటు రైతుల సమస్యలు తెలుసుకొని రైతులకు అండగా ఉన్న సందర్భాలు కూడా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీలో కురువృద్దుడైన నాటి స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి మొదలుకొని జానారెడ్డి, ఉత్తమ్ కుమార్రెడ్డి, రేవంత్రెడ్డిలతో పాటు పలువురితో మంచి సంబం దాలు కలిగి ఉన్నాడు. ముఖ్యంగా రాహుల్గాంధీ దృష్టిలో మాధవరెడ్డి కమిట్మెంట్ వ్యక్తిగా గుర్తింపు పొందారు. పలు మార్లు నర్సంపేట శాసన సభకు పోటీ చేసి ఓడిపోయినప్పటికి మనోధైర్యంతో పార్టీని భలోపేతం చేశాడు. 2014లో అదిష్టానం టిక్కెట్ ఇవ్వకపోవడంతో మనస్థాపం చెందిన ఇండిపెండెంట్గా పోటీ చేసి తన సత్తాను చాటాడు. ప్రస్తుతం మంత్రి వర్గ విస్తరణ ఉన్నందున మాధవరెడ్డికి వ్యవసాయ మంత్రి లేదా గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి ఇచ్చే అవకాశం ఉందని ఈ రెండింటిలో ఏది దిక్కకుంటే డిప్యూటి స్పీకర్గా నియమించేందుకు రాష్ట్ర పార్టీ అను కూలంగా ఉన్నదనే సంకేతాలు తెలుస్తున్నాయి. ఇదే కాకుండా నర్సంపేటలో 56 సంవత్సరాల రాజకీయ చరిత్రలో హస్తం గుర్తుపై గెలిచిన వ్యక్తిగా మాధవరెడ్డికే ఘనత దక్కుతుంది. ఏకోణం నుంచి ఆలోచన చేసినా మాధవరెడ్డికి మంత్రి పదవికి సమర్ధుడని నర్సంపేట చరిత్రలో ఇంత వరకు ఎవరికి మంత్రి పదవి రానన్నుందు మాధవరెడ్డికి మంత్రి పదవికి వస్తుందని పలువరు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కూనంనేనికి సిపిఐ నాయకుల అభినందనలు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



కొత్తగూడెం సీపిఐ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనమనేని సాంబ శివరావును మంగళ వారం హైద రాబాద్లో జిల్లా సిపిఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరా బాద్లోని సిపిఐ రాష్ట్ర కార్యా లయ మక్దూర్ భవన్లో కూనంనేని సాంబ శివరావును కలిసి శాలువా, పూలబోకేతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు అభిన౦దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాస్రావు, హనుమకొండ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కల్లపెల్లి శ్రీనివాస్రావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా సమితి సభ్యులు కొట్టెపాక రవి, ఏఐఎఫ్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కొండా దంపతులు

ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా హైదరాబాద్లోని ఓ ప్రయివేట్ హోటల్లో జరిగిన సిఎల్పి సమావేశానికి వరంగల్ తూర్పు నియోజక వర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన కొండా సురేఖ హాజరయ్యారు. సమవేశం అనంతరం కాబోయే తెలంగాణ 2వ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్రావు ఈ సందర్భంగా కొండా దంపతులు కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పలు కీలక అంశాలపై చర్చించడం జరిగింది.



# పన్నుల సేకరణలో వేగం పెంచండి

## -జిడబ్ల్యూఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా

ప్రభాతవార్త-బాలసముద్రం:



పన్నుల సేకరణలో వేగం పెంచి గడువులోగా నిర్దేశిత లక్ష్యాన్ని సాధించాలని జిడబ్ల్యూఎంసి కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. మంగళవారం జిడబ్ల్యూఎంసీ ప్రదాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో సర్కిళ్ల వారిగా పన్నుల సేకరణ, దస్త్రాల పరిష్కరణ, మ్యుటేషన్, తదితర అంశాలపై రెవిన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023-2024 ఆర్థిక సంవత్సరానికి రూ. 99.60 కోట్ల పన్ను వసూలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 37.52 కోట్ల రూపాయలు వసూలు చేసారని, మిగిలిన పన్నుల సేకరణ లక్ష్యాన్ని సాధించుటకు ప్రణాళిక బద్దంగా కృషి అన్నారు. ఆస్తి పన్నుతో పాటు నీటి పన్నుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

# ఘనంగా ఆశాడే వేడుకలు

మహబూబాబాద్, డిసెంబర్5, ప్రభాతవార్త



ఆశాడేను పురస్క రించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అంబరీష మంగళవారం జిల్లాలోని కురవి, మల్యాల, కేసముద్రంలో పర్య టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంక్రమిత వ్యాదులైన బిపి, షుగర్, క్యాన్సర్ వ్యాదులను ముందస్తు గుర్తించి చిక్సిత అందించాలని ఆశాలకు సూచించారు. అదేవిధంగా 30సంవత్సరాలు పైబడిన వారందరిని స్క్రీనింగ్ చేయాలని, పైలేరియా వ్యాదులు రాకుండా ప్రతి మంగళవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గర్భిణీ స్త్రీల నమోదు 12వారాల్లో చేయించాలని, మొదటి రెండు పరీక్షలు వైద్యాధికారితో, మూడు, నాలుగు పరీక్షలు ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లతో పరీక్ష చేయించాలని, ఏరియా ఆసుపత్రిలో స్త్రీల వైద్య నిపుణులు ఉంటారని అవసరమైన స్కానింగ్ కూడా చేయడం జరుగుతుందన్నారు. సాధారణ ప్రసవాలన్ని కూడా పిహెచ్సిల్లోనే చేయాలని, ఆశా కార్యకర్తలు పిల్లలందరికి టీకాలు వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ విజత, అంబికిషోర్, కమ్యునిటి హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, సబ్యూనిట్ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, డిపిఎంఒ రుక్మొద్దిన్, కెవి రాజు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అధికారులు, ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజి తరువాయి

పడిందని జిల్లా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సీతక్క తెలిపారు. జిలా ్ల కలెక్టర్తో అధికారులు అ ప్రమత్తం అయి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇంకా రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్పా ప్రజలు ఇండ్ల నుండి బయటికి రావద్దని, జిల్లా అధికార యంత్రాంగం ఎలాంటి నష్టం జరుగ కుండా తగిన చర్యలు తీసుకో వాలన్నారు. రైతులు అధైర్య పడవద్దని, కల్లాల్లో ఉన్న వరి ధాన్యంను, ఇతర పంటలను కాంగ్రేస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సీతక్క తెలిపారు.



# కార్మికుల కోసం ఎంతో చేశాం

**గుర్తింపు ఎన్నికల్లో బిఎంఎస్‌ను ఆదరిస్తారు**

**బిఎంఎస్ జాతీయ బొగ్గు గనుల ఇంచార్జీ లక్ష్మారెడ్డి**



**భూపాలపల్లి, డిసెంబర్05, ప్రభాతవార్త**
సింగరేణి కార్మికుల కోసం బిఎంఎస్ ఎంతో పనిచేయటం జరిగిందని గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఆదరించి గెలిపించటం కోసం ఎదురు చూస్తున్నారని ఆ సంఘం బొగ్గు గనుల ఇంచార్జీ, జేబిసిసిఐ మెంబర్ , సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డు మెంబర్ కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారు. భూపాలపల్లి ఏరియాలో మంగళవారం కేంద్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, భూపాలపల్లి బ్రాంచీ ఉపాధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్ అధ్యక్షత వహించగా పలువురు నాయకులు పాల్గొన్నారు. సింగరేణి సంస్థ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని, నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సింగరేణి సంస్థకు తెలంగాణ రాష్ట్ర సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో 26 వేల కోట్ల బకాయిలను వసూలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థకు నూతన బొగ్గు బ్లాకులను వేలంలో పాల్గొనకుండా గనుల కేటాయింపు చేయకుండా చేతిలో ఉన్నటువంటి బొగ్గు బ్లాకులు కరిగిపోతున్నాయని అన్నారు. కొత్త గనులు రానందున సింగరేణి కార్మికులకు ఉద్యోగ భద్రత కరువయిందని, దేశ వ్యాప్తంగా చట్టబద్ధమైనటువంటి బొగ్గు గనుల వేలంలో సింగరేణి పాల్గొనాలని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మూలంగా సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని, సింగరేణికి సంబంధించిన నిధుల కేటాయింపు, నిధుల దారిమళ్లింపు విషయంలో విచారణ చేపట్టి ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు ఏటా తెలంగాణ ప్రభుత్వంకు ఐదు వేల కోట్లు చెల్లించటం జరుగుతుందని, సింగరేణి కార్మికులు చెల్లిస్తున్న ఆదాయపు పన్నును రాష్ట్ర ప్రభుత్వం రియంబర్స్‌మెంట్స్ చెల్లించాలని కోరారు. సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను నుండి మినహాయించటంతో పాటు సొంతింటి పథకంను అమలు చేయాలని గత కొంత కాలంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల కోసం 11వ వేతన ఒప్పందంను మెరుగుగా సాధించటం జరిగిందని, కనీస వేతనం పెంపుతో పాటు అలవెన్స్‌లను కార్మికుల కోసం సాధించామన్నారు. వేతనాల పెంపు కోసం పోరాటం చేసిన బిఎంఎస్‌ను వచ్చే సింగరేణి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. సింగరేణిలోని టీబీజీకేఎస్, ఐఎన్‌టియుసిలకు దేశ వ్యాప్తంగా ఎటువంటి గుర్తింపు లేదని కోలిండియా పరిధిలో జరిగే ఎటువంటి సమావేశాలకు అర్హత లేదని స్పష్టం చేశారు. ఆ రెండు సంఘాలు కార్మికులను ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. రానున్న 12 వేతన ఒప్పందం విషయంలో కార్మికులకు మంచి వేతనాలను సాధించటం కోసం బిఎంఎస్ పోరాటం సాగిస్తుందని వెల్లడించారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పోవాలంటే బిఎంఎస్‌ను కార్మికులకు ఆదరించాలని కోరారు. ఇప్పటికే సింగరేణి కార్మికులకు సంబంధించిన ఆదాయపు పన్ను విషయంలో కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇవ్వటం జరిగిందని వెల్లడించారు. కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న మోడి ప్రభుత్వం ఆదాయపు పన్ను విషయంలో త్వరలో ప్రకటన చేస్తుందని అన్నారు. తెలంగాణాలోని సింగరేణి కార్మికుల విషయంలో బిఎంఎస్ పోరాట కార్యక్రమాలను చేపట్టి లాభాల వాటా, పెన్షన్, తదితర విషయాలపై ఆందోళన కార్యక్రమాలను చేపట్టిందని వెల్లడించారు. సింగరేణిలో అవినీతి పాలనకు అంతం చేయాలంటే బిఎంఎస్‌కు గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాగడా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ నాయకులు యాదగిరి సత్తయ్య, పి మాదవ్‌నాయక్, యం రమాకాంత్, పులిరాజిరెడ్డి, మహేష్, పేరం రమేష్, చవ్వ మహేష్ కుమార్, భూపాలపల్లి బ్రాంచీ కమిటీ నాయకులు వి సుజేందర్, లక్ష్మణ్, ఈదుల శ్రీనివాస్, పి మల్లేష్, రేణుకుంట్ల మల్లేష్, పాండ్రాల మల్లేష్, కడారి శంకర్, ఈర్ల సదానందం, రాసకట్ల నర్సింగరావు, కార్తీక్, ఎండి యూసుఫ్, రాజు, నారాయణ, అన్నం శ్రీనివాస్, సింగరేణిలోని 11 ఏరియాలకు చెందిన నాయకులు హాజరయ్యారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్...**

**టేకుమట్ల, డిసెంబర్ 05, ప్రభాతవార్త**
ఇటీవల కాలంలో ఆగంతకులు అనేక చోట్ల సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, అపరిచిత వ్యక్తుల ద్వారా వచ్చిన మెసెజ్లను, ఓపెన్ చేయకూడదని, అట్లాంటి మెసెజ్‌ల ద్వారా వచ్చే ఓటీపీలను ప్రజలెవరు తిరిగి చెప్పకూడదని ఓటిపిలను ప్రజలెవరు తిరిగి చెప్పకూడదని ఓటిపిలు చెప్పడం ద్వారా సైబర్ నేరాలు జరుగుతున్నాయని సైబర్ నేరగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలని టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని గర్మిళ్ళపల్లి గ్రామంలో సైబర్ నేరాలు, డయల్ 100, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు భద్రతపట్ల ప్రజలకు టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అప్రత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లోనే వందకు డయల్ చేసి తమ సమస్యను తెలుపుకోవాలని, వాహన దారులందరూ తమ వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలు బారిన పడకుండా అప్రమత్తంగా వాహనం నడపాలని ప్రతి ఒక్కరు రోడ్డు పై భద్రంగా వాహన నడపాలని ఎస్సై గట్ల సుధాకర్ ప్రజలకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**పాల్వంచ, డిసెంబర్ 5 - ప్రభాతవార్త:**
రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారం లోకి తెచ్చిన రేవంత్‌రెడ్డి, జిల్లాలో మెజార్టీ సీట్లలో కాంగ్రెస్‌ను గెలిపించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డిల చిత్రపటానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, అయితా గంగాధర్‌ల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. వారికి దిష్టి తగలకుండా గుమ్మడికాయతో దిష్టి తీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే నియోజకవర్గంలో జరిగిన అవినీతి, దళితబంధు బాధితులకు న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా సోమయ్య, షేక్ చాంద్‌పాషా, వెంకటేశ్వరరావు, కొమర్రాజు విజయ్, బలపల్లి రాంబాబు, రేవంత్ యువసేన వానపాకుల రాంబాబు, యామా రాంబాబు, సూర్యకిరణ్, ఇమ్మానుయేల్, నరేష్‌లు పాల్గొన్నారు.

## మంత్రి పదవికి నాయిని రాజేందర్‌రెడ్డి కూడా అర్హుడే

**ప్రభాతవార్త- సుబేదారి:**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మంత్రి పదవికి అర్హుడు 30 సంవత్సరాలుగా పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరని పక్షంలో కూడా కాంగ్రెస్ పార్టీన అంటిపెట్టుకొని ఒక కార్యకర్త స్థాయి నుండి ఎన్ఎస్‌యుఐ నాయకుడిగా డీసీసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఎమ్మెల్యే స్థాయికి ఎదిగి టిఆర్ఎస్ కంచుకోటను బద్దలు కొట్టి వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కూడా మంత్రి పదవికి అర్హుడే అని పలువురు రాజకీయ ప్రముఖులు, విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

## కొందండరాంను కలిసిన దర్గయ్యనాయక్

**రాయపర్తి, డిసెంబర్ 5, ప్రభాతవార్త**
తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంను మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ తెలంగాణ జనసమితి ఇంచార్జి భూక్య దుర్గయ్యనాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## క్యాసీన్ హై!

**-'చల్లా'ను ఓడిస్తా.. శపతం నెరవేరింది!**

**పరకాల- ప్రభాతవార్త**
పరకాల సెగ్మెంట్‌లో చల్లా ధర్మారెడ్డిని ఓడించడమే ధ్యేయంగా పొలు కలిపిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి శపథం నెరవేరింది. పరకాల సెగ్మెంట్‌లోని ఓటర్లను చీల్చడంలో బిజెపి క్రియాశీలకరంగా వివరించిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కేసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులకు అందించకుండా పార్టీ నేతలకే అందించారని ఆరోపణలు చల్లా ధర్మారెడ్డికి వ్యతిరేకంగా మారాయి. కర్షుడి చావుకు సవాలక్ష కారణాలు అన్న చందంగా చల్లా రాజకీయం పరకాలలో చల్లారిపోయింది.

## పరకాలను వదలని ముసురు

**పరకాల, డిసెంబర్ 5, ప్రభాతవార్త**
పరకాల పట్టణాన్ని వాన ముసురు కమ్మివేసింది. మంగళవారం తెల్లవారు జాము నుంచి వాన ముసురు కొనసాగింది.దఫాలు దఫాలుగా రోజంతా వర్షం పడింది.రోజంతా పట్టణాన్ని మబ్బులు అలుముకోవడంతో చిమ్మ చీకటి చోటు చేసుకుంది.పలు ప్రాంతాల్లో మోస్తారు కురిసింది. మరికొన్ని ప్రాంతాల్లో చిరుజల్లులు పడ్డాయి.వాన ముసురుతో పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులకు కష్టాలు తప్పలేదు.బంగాళఖాతంలో అల్పపీడనం ఏర్పడడం,అది మరింత బలపడి వాయుగుండంగా మారుతుండడంతో దాని ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. అంతేకాకుండా నేడు భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు హెచ్చరికలను జారీ చేశారు.

## భూపాలపల్లిలో విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి



**భూపాలపల్లి రూరల్, డిసెంబరు 5 ప్రభాతవార్త:**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి చెందాడు. స్థానిక బిట్స్ స్కూల్ సమీపంలో గణపురం మండలం దుబ్బపల్లి గ్రామానికి చెందిన మాదారపు తిరుపతి రావు (38) అనే వ్యక్తి లారీ క్లీనర్‌గా పని చేస్తుండగా.. రవిందర్‌రెడ్డి అనే వ్యక్తికి చెందిన బ్రిక్స్ ప్లాంటులోకి ఫ్లయాస్ యాష్ లోడు తీసుకొచ్చాడు. ఈ క్రమంలో లారీ పైన ఉన్న తార్పాలిన్‌ను తీస్తుండగా పైన ఉన్న 11 కేవీ విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉన్నాడు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బ్రిక్స్ యజమానితో పాటు, లారీ యజమానిపై కేసు నమోదు చేసినట్లు భూపాలపల్లి పోలీసులు వెల్లడించారు.